క్లుప్తంగా

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తాం

భువనగిరిటౌన్ : వచ్చే ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం తెలిపారు. సోమవారం భువనగిరిలో నిఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన గ్రామశాఖ అధ్యక్షుల, మండల కార్యవర్గ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వల్లందాసు ఆదినారాయణ, ఎడ్ల శ్రీనివాసు, కోట మహేందర్ చుక్క స్వామి మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూపారని, రజిత, లహరి, పాశం శివానంద్ మంగ ప్రవీణ్ , శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకటేశం, రవి, పాండు, వెంకటేశం, స్వామి, మహేష్, విటల్ వెంకటేశం, ఎర్ర మహేశ్, ఐలయ్య, బాలయ్య వెంకటేశం పాల్గొన్నారు

బీబీనగర్ తహసీల్దార్‌గా శ్రీధర్

బీబీనగర్ : బీబీనగర్ మండల తహసీల్దార్‌గా శ్రీధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన ఆంజనేయులు మరోచోటకు బదిలీ కాగా వికారాబాద్ జిల్లా మార్పల్లి మండంవలోని విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ ఇక్కడకు బదిలీపై వచ్చారు.

గ్రామాభివృద్ధికి సమష్టిగా కృషిచేయాలి

బొమ్మలరామారం : పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పలురువు ప్రజాప్రతినిధులు అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో 40ఏళ్లుగాసర్పంచ్, ఉప సర్పంచ్‌లుగా పదవీ బాధ్యతలు నిర్వర్తించిన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం మైసిరెడ్డిపల్లి గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తప్ప ప్రజాప్రతినిధులు గ్రామాన్ని ప్రగతి పయనంలో నడిపేందుకు పరస్పరం సహకారం అందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండోజు అంజనేయులు, రామిడి జంగారెడ్డి, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, సర్పంచ్ బట్కీరు బీరప్ప, రామిడి రాం రెడ్డి, మల్లారెడ్డి, మామిళ్ల కృష్ణ, బోగ కల్పన వెంకటేష్, మౌలాన పాష, నర్సింహ్మారెడ్డి, బిక్షపతి, శ్రీహరి,సల్లా నర్సింహ్మా, మహేందర్ పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి పాటుపడాలి

చౌటుప్పల్ : యాదవుల సంక్షేమం కోసం పాటుపడాలని అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధానకార్యదర్శి రాజబోయిన లక్ష్మణ్‌యాదవ్‌లు అన్నారు. అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా యాదగిరిగుట్టకు చెందిన చుక్కల సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చౌటుప్పల్ మండల పెద్దకొండూర్ గ్రామానికి చెందిన గుండెబోయిన అయోధ్యయాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

రాజాపేట : మండలంలోని కొండ్రెడ్డిచెర్వు గ్రామానికి చెందిన ఉచ్చంతల బాలయయ్య ఇటీవల మృతి చెందాడు. సోమవారం మృతుడి భార్య కవితకు 2003–2004 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు రూ. 26,500 నగదును ఆర్థికసాయంగా అందజేశారు.
వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురానికి చెందిన కర్రె స్వామి ప్రమాదవశాత్తు ఇంటిపై నుంచి పడి మృతిచెందాడు. దీంతో అదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలిమినేటి జంగారెడ్డి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. వేములకొండకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పులిపలుపుల రాములు మాతృమూర్తి పులిపలుపుల అంజమ్మ అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది. కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ను ఆర్థిక సాయంగా అందజేశారు. అలాగే ఆరూర్ కు చెందిన హరికృష్ణ అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా అదే గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా నాయకులు సీఎన్‌రెడ్డి, రూ.5 వేలు, వాకిటి అనంత రెడ్డి రూ.5 వేలు మృతుడి కుటుంబానికి అందజేశారు.
గుండాల : మండల కేంద్రానికి చెందిన శ్రీపతి మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా తోటి స్నేహితులు 1999–2000 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు మృతుడి కుటుంబానికి రూ.43,500 సోమవారం అందజేశారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో సీపీఐ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొల్లూరి మల్లయ్య, ఎల్లమ్మ దంపతులు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ సమక్షంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీలోకి ఆహ్వానించి మల్లయ్యకు బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మీ, నాయకులు పైళ్ల దయాకర్‌రెడ్డి, బుగ్గ రాములు, మత్స్యేందర్‌రెడ్డి, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

నేతన్నల గుండె చప్పుడు కేసీఆర్‌కు తెలుసు

● ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



చౌటుప్పల్ : చేనేత మిత్ర చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నేతన్నల గుండె చప్పుడు పూర్తిస్థాయిలో తెలుసని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చిన్నతనంలో సీఎం కేసీఆర్ నేతన్న ఇంట్లో నుండే విద్యాబుద్ధులు నేర్చుకున్నారని తెలిపారు. ఆనాటి నుండే నేతన్నల మగ్గాల చప్పుడుతో పాటు వారి గుండె చప్పుడును తెలుసుకున్నారన్నారు. చేనేత దినోత్సవంలో భాగంగా మండల పరిధిలోని దామెర గ్రామంలో సోమవారం మునుగోడు నియోజకవర్గ చేనేత వారోత్సవాలను నిర్వహించారు . చేనేత మిత్ర, చేనేత బీమా చెక్కులను, త్రిఫ్టఫండ్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్‌డీడీ వెంకటేశం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏడీలు విద్యాసాగర్, ద్వారక్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, జెడ్పీటీసీలు కర్నాటి వెంకటేశం, వీరమళ్ల భానుమతి, మాజీ జెడ్పీటీసీ శివశంకర్, సింగిల్‌విండో చైర్మన్‌లు దామోదర్‌రెడ్డి, జంగారెడ్డి, భిక్షపతి, జయశంకర్, నాయకులు ధనుంజయ, కొండల్, కృష్ణ, వెంకటేశం, పారిజాత, భాస్కర్, సాయి కుమార్, తదితరులు ఉన్నారు.

24గంటలూ.. నాణ్యమైన విద్యుత్ సరఫరా

సంస్థాన్ నారాయణపురం : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన 24గంటల విద్యుత్‌ను సరాఫరా చేస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. లచ్చమాగూడెం, సంస్థాన్ నారాయణపురం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. లచ్చమాగూడెంలో 33బై11కేవీ విద్యుత్ సబ్ సేష్టన్ నిర్మాణ పనులుకు, సంస్థాన్ నారాయణపురంలో ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు రూ. 65 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇప్పటి వరకు రూ. 2 కోట్లుతో సీసీ రోడ్లతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. అనంతరం బీజేపీకి చెందిన 10మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.6 లక్షల విలువ గల చెక్కులను పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జంగారెడ్డి, యాదిరెడ్డి, మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, నాయకులు భిక్షం, గాలయ్య ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు

గుండాల : పంచాయతీరాజ్, సీడీఎఫ్ నిధులతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు రూ.18.65కోట్ల నిధులు కేటాయించినట్లు డీసీసీబీ చైర్మన్, టిస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఆలేరుపై గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఖలీల్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, మోత్కూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మండల కోఆర్డినేటర్ పాండరి, చేనేత సహకార సంఘం చైర్మన్ దుడుక ఉప్పలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు విద్యాసాగర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

యాదగిరిగుట్ట : ఆత్మకూర్ (ఎం) మండలం లింగారాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర సోమిరెడ్డి, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు ఇంజమూరి బిక్షపతి, నీటి సంఘం మాజీ చైర్మన్ ఎర్ర లింగారెడ్డి, మాజీ వార్డు సభ్యులు బొడిగె బిక్షపతిల నాయకత్వంలో 330మందినాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మ హేందర్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, జిల్లా రైతుబంధు డైరెక్టర్ కోరే భిక్షపతి, కూరెళ్ల సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్యయాదవ్, మాజీ ఎంపీపీ కాంబోజీ భానుప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీ కాలె మల్లేష్, మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్‌గౌడ్, మోత్కూర్ ఏఎంసీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి, కొరటికల్ సర్పంచ్ కోల సత్తయ్య, సింగారం ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మహేందర్‌రెడ్డి

దళితులను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్

భువనగిరి : దళితులకు 3 ఎకరాల భూమి పథకాన్ని అమలు చేయకుండా మోసం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హుజూర్‌నగర్ ఎన్నికల కోసం దళితబంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుంటామని చెప్పి 1100మందికి దళిత బంధు ఇస్తామని కేసీఆర్ చెప్పి కేవలం 413మందికి ఇచ్చారని తెలిపారు. అందులో 75మంది వాసాల మర్రిలోనే ఉన్నారన్నారు. మోత్కూర్‌లో తనకు దళిత బంధు రాకుండా చేశారని రమేష్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. దళితబంధు ఎంపిక పూర్తవ్వగా అధికారులు నిర్వహించిన అర్హులైన దళితుడికి దళిత బంధు వచ్చేలా పోరాటం చేస్తామన్నారు. భువనగిరి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పర్యటించి దళితుల నుంచి దరఖాస్తులను తీసుకుని వాటిని తహసీల్దార్లకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, బీజేపీ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం, పట్టణ కార్యదర్శి వీర, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

ఎన్నికలకు ముందే ఇంటి స్థలాలు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : నిరుపేదలకు ఎన్నికల ముందే ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వ సర్వేనంతరం అర్హులుగా గుర్తించిన 200మందికి, బొమ్మాయిపల్లి 11వ వార్డు 10మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన అర్హుల జాబితాలోని లబ్ధిదారులందరికీ ఇంటి స్థలాలు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, బొమ్మాయిపల్లి 11వ వార్డు కార్యదర్శి చింతల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

మోత్కూరు : మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మోత్కూరు రెవెన్యూ డివిజన్ ఇక్కడ లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు, విద్యార్థులు, యువకులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నిలిగొండ మత్స్యగిరి, జిల్లా నాయకులు గుండగోని రామచంద్రు, రాజు, పాండు, వెంకన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

ఆత్మకూరు(ఎం) : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని సారగండ్లగూడెంలో పలువురు కాంగెస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడారు. సారగండ్లగూడెం అభివృద్ధి కోసం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిధులను మంజూరు చేయించుకోనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మాటలు నమ్మి దగా పడినట్లు తెలిపారు. అనంతరం వాటర్ క్యాన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ, నాయకలు కట్టికోల హన్మంతు గౌడ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం ధర్నా


వలిగొండ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు


రామన్నపేట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం కార్యకర్తలు

రామన్నపేట : మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని సీపీఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యుడు మేక అశోక్‌రెడ్డి జిల్లాకమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. ప్రజాసమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం రామన్నపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి వెంకటేశం, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, వనం ఉపేందర్, ఆనంద్, అంజయ్య, నరేందర్, బాలరాజు, పాల్గొన్నారు.
మోత్కూరు : మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ డి. రాం ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాములు, నాయకులు యాదగిరి, నర్సింహ్మా, ప్రభాకర్, పాల్గొన్నారు.
వలిగొండ : ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ నాగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజయ్య, స్వామి, ముత్యాలు, సురేందర్, ముత్యాలు, మొగిలిపాక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భువనగిరి : ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కమిటీ కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడారు. సర్వే నంబర్ 700లో ఇళ్లు లేని పేదలందరికీ పదేళ్ల కిందట పట్టా సర్టిఫికెట్ ఇచ్చారిన వారందరికీ పోజిషన్ చూపించి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనురాధ, యాదగిరి, కృష్ణ, వెంకటేష్, అశోక్, మాతయ్య పాల్గొన్నారు.
తుర్కపల్లి : ఏళ్లు గడుస్తున్న ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడుతూ పాలకులు మారుతున్న నేటికి మండలంలో అనేక ప్రజ సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జాహంగీర్, లింగయ్య, నర్సింహ్మ, మాతయ్య, రాజు సంతోష్, పాల్గొన్నారు.
రాజాపేట : ఇళ్ల స్థలాలు, స్థానిక ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మంగ నర్సింహులు అన్నారు. సోమవారం రాజాపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కటికాల రామచంద్రం, రాధమ్మ, రాజు, నర్సయ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.
గుండాల : మండల కేంద్రంలోని సర్వే నంబర్ 168కి హద్దులు చూపించి ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మద్దెపురం రాజు, మండల కమిటీ సభ్యుడు పోతరబోయిన సత్యనారాయణ, ఎం.డి.ఖలీల్, బత్తిని భిక్షం, గ్రామస్తులు నర్సమ్మ, శోభ, అనిత, సైదమ్మ, ధనమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.
సంస్థాన్ నారాయణపురం : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గట్టుప్పల్‌లో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ లైసెన్స్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం తహసీల్దార్ కృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోనూరి నర్సిరెడ్డి, దోడ యాదిరెడ్డి, జీ. శ్రీనివాస్‌చారీ, దొంతగోని పెద్దులు, తుమ్మల నర్సిరెడ్డి, మారయ్య, రాములు, భిక్షం తదితరలున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన


చేతిపంపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలోని 8వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, మర్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కిష్టయ్య, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు ఇట్టబోయిన గోపాల్, జలీల్, ఉన్నారు.

ఆలేరు అభివృద్ధిపై పాలకులకు చిత్తశుద్ధి లేదు

ఆలేరురూరల్ : ఆలేరు అభివృద్ధిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ఆరోపించారు. సోమవారం ఆ పార్టీలో ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. గంధమల్ల రిజార్వాయర్ నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని, ఆలేరు రెవెన్యూ డివిజన్ గెజిట్ విడుదల చేయాలని, ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రిని వందపడకలుగా మార్చాలని డిమాండ్ చేశారు. వచ్చే శాసనసభ రద్దులోపు ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రకటన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జనార్దన్, రాజయ్య, పౌల్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

బస్ షెల్టర్ ప్రారంభం


బస్‌షెల్టర్ ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

భువనగిరి : మండలంలోని పెంచికల్‌పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బస్ షెల్టర్‌తో పాటు క్రీడా ప్రాంగాణాన్ని సోమవారం ఎలిమినేటి సందీప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు బస్ షెల్టర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ పుష్పా ఎల్లయ్య, ఎంపీటీసీ శివానంద్ తెలిపారు.

డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 1వ వార్డులో రూ.10లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహే హేమేందర్‌గౌడ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పనులు నాణ్యతతో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గౌళికార్ అరుణరాజేష్, కమిషనర్ బాలకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌బాబు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ఆలేరు అభివృద్ధి

యాదగిరిగుట్ట : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మల్లాపురం సర్పంచ్ కర్రె వెంకటయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విప్ సీడీఎఫ్ నుంచి రూ.60లక్షల 40వేలను మండలంలోని ఆయా గ్రామాలకు విడుదల చేయడం చాలా సంతోషకరమన్నారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన పెండింగ్ పనులకు రూ.3లక్షలతో పాటు ఆయా గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు, అటోమెటిక్ మిల్క్ సిస్టమ్‌తో పాటు ఆయా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినందుకు విప్ సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, జెడ్పీటీసీ అనురాధ, రవీందర్‌గౌడ్, కాటంరాజు, నాయకులు సాయి యాదవ్, స్వామి గౌడ్, అంకం నర్సింహ, సూర్యనారాయణ, వాసు, లింగం ఉన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా జాతీయ పతాకం


భువనగిరిలోని పెద్దచెరువు వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందంగా తీర్చిదిద్దారు.

ప్రతీ ఇంటిపై జాతీయజెండాను ఎగురవేయాలి


రామన్నపేట : జెండాలను అందజేస్తున్న రవి

రామన్నపేట : ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయజెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని నల్లగొండ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రవి కోరారు. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంతీ తపాలశాఖ ఆధ్వర్యంలో నలభై వేల జాతీయ జెండాలను విక్రయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టు మాస్టర్ మనోహర్ ఉద్యోగులు గౌస్, మతీన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ

భువనగిరిటౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని భువనగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి ఇంటింటికి జెండాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, ఆయా వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.
భువనగిరి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలో రాత్రి రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పడమటి జగన్‌మోహన్ రెడ్డి, మందడి వెంకట్‌రెడ్డి, ఫక్కీర్ కొండల్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, శెట్టి బాలయ్య యాదవ్, పాల్గొన్నారు.
చౌటుప్పల్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆజాదీకా అమృత్ మహోత్సవాలను పురస్కరించుకోని మండల వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు తమతమ ఇండ్లపై జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు భిక్షంగౌడ్, జంగయ్యగౌడ్, వెంకటేశం, లింగారెడ్డి ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణంలోని శుభోదయ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2003 – 04 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు పూర్వ విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకొని, ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆరే స్వామిగౌడ్, ఉపాధ్యాయులు రహీం, బిక్షపతి, ప్రసాద్, వి.శ్రీకాంత్, విద్యార్థులు భానుప్రసాద్‌గౌడ్, వెంకటేష్, గౌతమ్, శ్రీకాంత్, రజిని, గణేష్, పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరిటౌన్ : తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న రెండోఓ ఏఎన్‌ఎలందరినీ భేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఏఎన్‌ఎం యూనియన్ గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన దీక్షకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దత్తు తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెండో ఏఎన్‌ఎం ల యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు మాట్లాడారు. హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆరోగ్యశాఖలోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు తదితరులు మద్దతు తెలిపారు, 2వ ఏఎన్‌ఎం లు ధనమ్మ, నీలిమ, మంగా, జయశ్రీ, విజయ కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.